క్లుప్తంగా

'స్థలం ఇచ్చినవారికి ఇళ్లు కేటాయించాలి'

భైంసాటౌన్: పట్టణంలో డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి స్థలాలు ఇచ్చిన వారికి ఇళ్లు కేటాయించాలని కాంగ్రెస్ నాయకులు సిందే ఆనంద్‌రావు పటేల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భైంసా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇందిరమ్మ పథకం కింద కేటాయించిన స్థలాలను తీసుకుని వారికి ఇళ్లు కేటాయించకపోవడం సరికాదన్నారు. వారి వెంట రాథోడ్ జైరాం, భూమన్న, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

తానూరు: మండల కేంద్రంలోని ఐదో అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు. కేంద్రంలో పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఈసందర్భంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు శారద, అనిత, అంగన్‌వాడీ టీచర్ వందన, సిబ్బంది ఉన్నారు.

బాధితుడికి సాయం


నగదు, చిత్రపటం అందిస్తున్న భక్తులు

కుంటాల: మండల కేంద్రంలో సిర్ల రాజేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చాడు. యువకుడిది పేద కుటుంబం కావడంతో పలువురు గ్రామస్తులు సోమవారం బాధితుడికి రూ.16,800 నగదు, 25కిలోల బియ్యం అందజేశారు. గణపతి, గజానంద్, ఎల్లమ్మల గజేందర్, లక్ష్మీనారాయణ, నవీన్, రాంచందర్, గంగాధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

ఖానాపూర్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో సోమవారం తెలంగాణ సాంస్కృతిక సారథి, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కళాజాత బృందం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కంట్రోలర్లు మోహినొద్దీన్, శంకర్‌నాయక్, కళాజాత బృందం పంబాల రమేశ్, రాజ్‌కుమార్, లక్ష్మణ్, రాజలింగు, సుదర్శన్, రఘునాథ్, రాజు, తస్లీమా, మాధవి, నర్సయ్య, జితేందర్ పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాలు తనిఖీ

ఖానాపూర్: పట్టణంలోని పది పరీక్ష కేంద్రాలను సోమవారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సీఐ నారాయణనాయక్‌తోపాటు తహసీల్దార్ రాజమోహన్, ఎస్సై ఆర్.శంకర్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనుమతి లేకుండా లోనికి వెళ్లనివ్వొద్దని సూచించారు.

విగ్రహావిష్కరణకు తరలిరావాలి

నిర్మల్‌టౌన్: ఈనెల 14న అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ నడిబొడ్డున నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి, దళిత సంఘం నాయకులు ముడసు సత్యనారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి వెళ్లేందుకు నిర్మల్ నుంచి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. సమావేశంలో దళిత సంఘం నాయకులు మోతే రాజన్న, గంగారం, రాఘవ్ తదితరులు పాల్గొన్నారు.

'హామీల అమలులో బీఆర్‌ఎస్ విఫలం'


కరపత్రాలు అందిస్తున్న నాయకులు

ఖానాపూర్: ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోస్కుల మల్లేశ్ అన్నారు. సోమవారం మండలంలోని గోసంపల్లె గ్రామంలో పల్లెపల్లెకు ఓబీసీ–ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ మండలాధ్యక్షుడు టేకు ప్రకాశ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గుడాల రాజన్న, రాజేందర్, రాజ్‌కుమార్, చిన్నయ్య, శ్రీనివాస్, భోజన్న, వెంకటేశ్, రాజు తదితరులు ఉన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

కుంటాల: మండలంలోని దౌనెల్లి గ్రామంలో సోమవారం రాత్రి శాంతినికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ హైమద్, గౌస్, బీఆర్‌ఎస్ మైనార్టీ మండల కన్వీనర్ ఖదీర్, ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముందుకు సాగని బీటీరోడ్లు

- నిర్మాణానికి అడ్డంకిగా అటవీశాఖ చట్టాలు
- అటవీ ప్రాంతంలో నిలిచిన పనులు
- ఇబ్బంది పడుతున్న ఆదివాసీలు
- గూడేలకు వెళ్లేందుకు రోడ్డు కరువు


గొడిసేర్యాలలో రోడ్డు పరిశీలిస్తున్న డీఎఫ్‌ఓ సునీల్


ఆగిన బీటీ రోడ్డు నిర్మాణం

దస్తురాబాద్: జిల్లాలోని పలు ఆదివాసీ గ్రామాలకు కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో ఇతర ప్రాంతం వెళ్లేందుకు అక్కడి ప్రజలు నానావస్థలు పడుతున్నారు. సకాలంలో వైద్యం అందక గాల్లో ప్రాణాలు కలిసిన ఘటనలు అనేకం ఉన్నాయి. గతంలో తమ ఉద్యమానికి ముప్పు వాటిల్లుతుందని నక్సలైట్లు రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకునేవారు. ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ప్రాంతం గుండా నిర్మించే రోడ్లకు నూతన అటవీ చట్టాలు అడ్డంకిగా మారాయి. సంబంధిత అధికారులు ప్రతిపాదనలు పంపినా.. అటవీశాఖ అధికారులు అనుమతివ్వడం లేదు.

గ్రామసడక్ యోజన ద్వారా..

ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి గ్రామసడక్ యోజన ద్వారా పల్లెలకు రోడ్డు నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుంది. ఖానాపూర్, పెంబి, దస్తురాబాద్, కడెం మండలాల్లో పలు గ్రామాలకు బీటీ రోడ్లు మంజూరయ్యాయి. ఏజెన్సీ ప్రాంతంలో నిర్మించే బీటీ రోడ్లకు అటవీశాఖ అనుమతి ఇవ్వకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అటవీశాఖ అనుమతులు తీసుకొచ్చి పనులు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

అనుమతులు రాక నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణాలు..

- దస్తురాబాద్ మండలంలోని మున్యాల నుంచి గొడిసేర్యాల వరకు మూడు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మించేందుకు అటవీశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది.
- గొడిసేర్యాల నుంచి రేవోజీపేట ఎక్స్‌రోడ్డు వరకు మూడు కిలోమీటర్లు
- కడెం మండలంలో అల్లంపెల్లి నుంచి బీర్సాయిట్ ఎక్స్‌రోడ్డు వరకు 10 కిలోమీటర్లు, ధర్మాజీపేట నుంచి లక్ష్మీసాగర్ తండా వరకు 400 మీటర్లు.
- మసాయిపేట్ నుంచి అక్కకొండ వరకు 600మీటర్లు.
- ఖానాపూర్ మండలంలో ఎర్వచింతల్ నుంచి దత్తోజీపేట వరకు రెండు కిలోమీటర్లు.
- పెంబి మండలంలోని ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కోసగుట్ట మీదుగా యాపాల్‌గూడ వరకు నాలుగు కిలోమీటర్లు.

అనుమతుల కోసం చూస్తున్నాం



ఆదివాసీగూడేలకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టాం. అటవీ ప్రాంతం గుండా నిర్మించే బీటీ రోడ్లకు అటవీశాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో పనులు ఆపేశాం. అటవీశాఖ అనుమతులు వచ్చాక బీటీ రోడ్డు నిర్మాణాలను పూర్తి చేస్తాం.

– పంచాయతీరాజ్ ఏఈ, లవకుమార్

ప్రతిపాదనలు పంపాం



దస్తురాబాద్, కడెం, ఖానాపూర్, పెంబి మండలాల్లో అటవీ ప్రాంతం గుండా నిర్మించే బీటీ రోడ్లు నిర్మించేందుకు అనుమతివ్వాలని నేషనల్ బోర్డు వైల్డ్ లైఫ్ వద్దకు ప్రతిపాదనలు పంపాం. వారి నుంచి సమాధానం రాగానే చర్యలు తీసుకుంటాం.

–కోటేశ్వర్‌రావ్, ఖానాపూర్ ఎఫ్‌డీవో

ఆదివాసీలకే చట్టాలు అడ్డు



కేంద్ర అటవీశాఖ అనుమతులు లేక గొడిసేర్యాల బీటీ రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. ఆదివాసీ గూడేలకే అటవీ చట్టాలు అడ్డు వస్తున్నాయి. త్వరగా అనుమతులు సాధించి నిర్మాణ పనులు పూర్తి చేస్తే ఆదివాసీలకు మేలు జరుగుతుంది.

– మెస్రం సురేందర్, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి
- నియోజకవర్గానికి మూడు వేల ఇళ్లు మంజూరు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ముధోల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముధోల్ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని డీలక్స్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు జాతీయస్థాయిలో ప్రాధాన్యత సంతరించుకున్నాయని అన్నారు. పని చేసే ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తిస్తుందన్నారు. నియోజకవర్గానికి 3వేల ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకున్నవారికి రూ. మూడు లక్షలు అందిస్తుందన్నారు. అంతకుముందు పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షుడు రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మాగ్దూమ్, సురేందర్‌రెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిర్మాణానికి భూమిపూజ

ముధోల్ మండలంలోని విఠోలిలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలతో చేపట్టే భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు వంశీకృష్ణ, శంకర్ తదితరులు ఉన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి


లక్ష్మణచాందలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

లక్ష్మణచాంద: మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. సోమవారం లక్ష్మణచాంద రైతువేదికలో మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులకు ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సఖీ కేంద్రం నిర్వాహకురాలు మమత మాట్లాడారు. మహిళలకు ఆపదలో పోలీస్, న్యాయ సేవలు, భోజనం వంటి సౌకర్యాలు అందిస్తామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి మాట్లాడారు. బరువు తక్కువ ఉన్న కిశోర బాలికలు పోషక విలువలతో కూడిన భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ నిర్వహణపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. జెడ్పీటీసీ రాజేశ్వర్, ఎంపీడీవో మోహన్, ఎంపీవో నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలకు స్వచ్ఛభారత్ మిషన్‌పై శిక్షణ కార్యక్రమం సోమవారం మామడ రైతువేదికలో నిర్వహించారు. స్వచ్ఛభారత్ మిషన్‌లో నిర్వహించిన పారిశుధ్యం, పల్లెప్రగతి, పల్లె ప్రకృతివనాల నిర్వహణ, అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన, విద్య, వైద్యం పరిశీలనపై అవగాహన కల్పించారు. ఎంపీపీ రాథోడ్ అమృత, వైస్‌ఎంపీపీ లింగారెడ్డి, ఎంపీడీవో రమేశ్, రిసోర్స్‌పర్సన్ నవీన్‌కుమార్, ఐకేపీ ఏపీఎం అరుణ, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

కుంటాల: మండల కేంద్రంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను సర్పంచ్ సమత పంపిణీ చేశారు. జక్కుల లస్మన్నకు రూ.60వేలు, ఉమారాణికి రూ.14,500, శశికళకు రూ.12వేల విలువైన చెక్కులను అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కన్వనర్ దత్తాత్రి, గజ్జారాం, అనిల్‌కుమార్, రవి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బొప్పారంలో..

లక్ష్మణచాంద: సోన్ మండలం బొప్పారం గ్రామానికి చెందిన అప్సరిబేగంకు రూ.60వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంజూరు చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, వీడీసీ చైర్మన్ నరేశ్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, గౌతమ్‌రెడ్డి ఉన్నారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	20
వంకాయ	50
బెండకాయ	40
పచ్చిమిర్చి	60
కాకరకాయ	50
బీరకాయ	70
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

– నిర్మల్‌టౌన్

దివ్యాంగులకు బస్‌పాసులు పంపిణీ


పార్‌పెల్లిలో బస్‌పాసు అందిస్తున్న రమణ

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో అర్హులైన దివ్యాంగులకు యాభై శాతం రాయితీపై ఆర్టీసీ అధికారి రమణ బస్‌పాసులను అందించారు. అన్ని గ్రామాలకు ఆర్టీసీ సిబ్బంది వస్తారని.. దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్‌లతో తమను సంప్రదిస్తే రాయితీ బస్‌పాస్‌లను అందిస్తామని పేర్కొన్నారు.

లోకేశ్వరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం దివ్యాంగులకు బస్‌పాసులను భైంసా ఆర్టీసీ డిపో బస్‌పాసుల ఇన్‌చార్జి గణపతి అందజేశారు. భైంసా డిపో వద్దకు వెళ్లలేని దివ్యాంగులకు వారి ఇళ్లకు వెళ్లి బస్‌పాసులను అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహస్వామి, సాయన్న, ఎంపీటీసీ దత్తురాంపటేల్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, నాయకులు భోజన్న, కుంటాల సాగర్, భోజారెడ్డి, బండి ప్రశాంత్ ఉన్నారు.

సినిమాలు



తిరుమల : దసరా
నారాయణ: బలగం

పంటనష్ట పరిహారం ఇప్పించండి

సారంగపూర్: మండలంలోని జామ్ గ్రామానికి చెందిన రైతు కండెల భోజన్న చేనులో 11కేవీ విద్యుత్ తీగలు తెగిపడి ఎకరం మొక్కజొన్న పంట కాలిపోయిన విషయం తెలిసిందే. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం ఇప్పించి తనను ఆదుకోవాలని సోమవారం తహసీల్దార్ సంతోశ్‌రెడ్డికి.. బాధిత రైతు వినతిపత్రం అందజేశారు. విద్యుత్‌శాఖ అధికారులు తక్షణం స్పందించాలని వేడుకున్నారు.

అటెన్షన్ ప్లీజ్.. ఇళ్ల మధ్యే మురుగునీరు



నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని రాంరావ్‌బాగ్ కాలనీ శివారులో డ్రైయినేజీలు నిర్మించకపోవడంతో మురుగునీరు ఇళ్ల చుట్టూ నిలుస్తోంది. దీంతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నామని.. కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు స్పందించి మురుగుకాల్వ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: దేవిదాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఫోన్: 70366 61060

వీఓఏల సమస్యలు పరిష్కరించండి


భైంసాలో వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు


ఖానాపూర్‌లో వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు

భైంసాటౌన్: తమకు ప్రతినెలా రూ.26వేల వేతనం అందించడంతోపాటు తమ సమస్యలు పరిష్కరించాలని వీఓఏలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం భైంసా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. 20రోజులుగా సమ్మె చేస్తున్నా.. పట్టించుకోవడం లేదన్నారు. సంఘం అధ్యక్షులు భోజన్న, కార్యదర్శి రాజు, కోశాధికారి సంపత్, సభ్యులున్నారు.

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని సోన్ మండలంలోని అన్ని గ్రామాల వీఓఏలు ఎంపీపీ మానసరెడ్డికి, తహసీల్దార్ హిమబిందుకు వినతిపత్రం అందచేశారు.

కుంటాల: సమస్యలు పరిష్కరించాలని మండలంలోని వీఓఏలు తహసీల్దార్ కలీం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వీఓఏల సంఘం మండల కన్వీనర్ బక్కి మహేశ్, కోశాధికారి గజ్జారాం, కార్యదర్శి గౌతమ్ తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వీఓఏలు ఎంపీపీ పద్మకు వినతిపత్రం అందచేశారు. స్పందించిన ఎంపీపీ వీవోఏల సమస్యలను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి విన్నవిస్తానని పేర్కొన్నారు. వీఓఏలు ప్రభాకర్, మమత, తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: మండలంలోని వీఓఏలు తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయ్‌భాస్కర్, ఎంపీపీ సింగరి కిషన్‌కు వారి కార్యాలయాల్లో వినతిపత్రం అందించారు. వీఓఏల సంఘం మండలాధ్యక్షుడు రమేశ్, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని వీఓఏలు పట్టణంలో తహసీల్దార్ రాజమోహన్‌తోపాటు ఎంపీడీవో మల్లేశ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రవీందర్, నరేశ్, గంగాధర్, లావణ్య, పల్లవి, రమ, శ్రీకాంత్, కవిత, రాజకళ, అంబవ్వ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని వీఓఏలు లోకేశ్వరం ఎంపీడీవో సల్మాన్‌రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. వీఓఏల సంఘం మండలాధ్యక్షుడు రమణారెడ్డి, సంగీత, గంగాధర్, గంగన్న, సునీత పాల్గొన్నారు.

పెంబి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీధర్‌కు మండలంలోని వీఓఏలు వినతిపత్రం అందజేశారు. వీఓఏలు స్వప్న, దేవ్‌రావు, రాజు, స్వప్న, దిలీప్, మమత, రమేశ్, సుజాత ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని వీఓఏలు మండల కేంద్రంలో ఎంపీడీవో వనజ, తహసీల్దార్ శ్రీకాంత్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

'కంటివెలుగు' వినియోగించుకోవాలి


కంటిపరీక్ష చేయించుకుంటున్న చైర్మన్ ఈశ్వర్

నిర్మల్‌టౌన్: కంటివెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్‌లో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్య,ఆరోగ్య సిబ్బంది సత్యనారాయణ, సాయన్న, రామస్, తిరుపతి, శ్రీనివాస్, మోహన్, మమత, జయ, సునీత, కాలనీవాసులు పాల్గొన్నారు.

పార్‌పెల్లిలో..

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లిలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. గత ఆరు రోజుల్లో 1,072 మందికి కంటి పరీక్షలు చేయగా 123 మందికి కంటిఅద్దాలు పంపిణీ చేశామని సిబ్బంది తెలిపారు. మరో 141 మందికి కంటి అద్దాల కోసం ఆర్డర్ పెట్టినట్లు సిబ్బంది తెలిపారు. సోమవారం 21 మందికి కంటిఅద్దాలు రాగా సర్పంచ్ రాజేందర్ పంపిణీ చేశారు. ఇందులో వైద్యులు శ్రీకాంత్, శ్వేత, సర్పంచ్ రాజేందర్, సిబ్బంది శివకృష్ణ తదితరులు ఉన్నారు.

పనులు ప్రారంభం

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో ఉపాధిహామీ పనులను సర్పంచ్ శివరాత్రి ఆనంద్ ప్రారంభించారు. కార్డులేనివారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి అర్హులకు జాబ్‌కార్డులు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కుభీర్: మండలంలోని పల్సి గ్రామంలో మూడేళ్ల కిందట ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలతో ప్రారంభించిన పంచాయతీ భవనం ఇప్పటికీ పూర్తికాలేదు. ప్రస్తుతం గ్రామపంచాయతీ కార్యాలయం ఓ చిన్న అద్దెగదిలో కొనసాగుతోంది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కాళీచరణ్‌ను కలిసిన నేతలు

భైంసా: ధార్మిక గురువు కాళీచరణ్ మహారాజ్‌ను బాసర బీఆర్‌ఎస్ నాయకులు కలిశారు. సోమవారం బాసరకు చేరుకున్న వారిని బాసర మాజీ సర్పంచ్ ఎం.రమేశ్, సాంబ్లి రమేశ్, తదితరులు కలిశారు.